# సంఖ్యా కాండము 20వ అధ్యాయము

## బండలోనుండి నీళ్లు

1 మొదటి నెలయందు ఇశ్రాయేలీయుల సర్వసమాజము సీను అరణ్యమునకు రాగా ప్రజలు కాదేషులో దిగిరి. అక్కడ మిర్యాము
చనిపోయి పాతిపెట్టబడెను. 2 ఆ సమాజమునకు నీళ్లు లేకపోయినందున వారు మోషే అహరోనులకు విరోధముగా పోగైరి. 3 జనులు
మోషేతో వాదించుచు - అయ్యో మా సహోదరులు యెహోవా ఎదుట చనిపోయినప్పుడు మేము చనిపోయిన యెడల ఎంతో మేలు
4 అయితే మేమును మా పశువులును ఇక్కడ చనిపోవునట్లు ఈ అరణ్యములోనికి యెహోవా సమాజమును మీరేల తెచ్చితిరి? 5 ఈ
కానిచోటికి మమ్ము తెచ్చుటకు ఐగుప్తులోనుండి మమ్మును ఏల రప్పించితిరి? ఈ స్థలములో గింజలు లేవు అంజూరలు లేవు ద్రాక్షలు
లేవు దానిమ్మలు లేవు త్రాగుటకు నీళ్లే లేవనిరి. 6 అప్పుడు మోషే అహరోనులు సమాజము ఎదుటునుండి ప్రత్యక్షపు గుడారముయొక్క
ద్వారములోనికి వెళ్లి సాగిలపడగా యెహోవా మహిమ వారికి కనబడెను. 7 అంతట యెహోవా మోషేకు ఈలాగున సెలవిచ్చెను 8 - నీవు
నీ కఱ్ఱను తీసికొని, నీవునునీ సహోదరుడైన అహరోనునుఈ సమాజమునుపోగుచేసి వారి కన్నుల యెదుట ఆ బండతో మాటలాడుము.
అది నీళ్లనిచ్చును. నీవు వారి కొరకు నీళ్లను బండలోనుండి రప్పించి సమాజమునకును వారి పశువులకును త్రాగుటకిమ్ము. 9 యెహోవా
అతని కాజ్ఞాపించినట్లు మోషే ఆయన సన్నిధినుండి ఆ కఱ్ఱను తీసికొనిపోయెను. 10 తరువాత మోషే అహరోనులు ఆ బండ యెదుట
సమాజమును పోగుచేసినప్పుడు అతడు వారితో ద్రోహులారా వినుడి;మేము ఈ బండలోనుండి మీ కొరకు నీళ్లు రప్పింపవలెనా?అనెను.
11 అప్పుడు మోషే తన చెయ్యి యెత్తి రెండు మారులు తన కఱ్ఱతో ఆ బండను కొట్టగా నీళ్లు సమృద్ధిగా ప్రవహించెను; సమాజమును
పశువులును త్రాగెను. 12 అప్పుడు యెహోవా మోషే అహరోనులతో మీరు ఇశ్రాయేలీయుల కన్నుల యెదుట నా పరిశుద్ధతను
సన్మానించునట్లు నన్ను నమ్ముకొనకపోతిరి గనుక ఈ సమాజమును నేను వారికిచ్చిన దేశములోనికి మీరు తోడుకొని పోరని చెప్పెను.
13 అవి మెరీబా (వివాదము) జలమనబడను; ఏలయనగా ఇశ్రాయేలీయులు యెహోవాతో వాదించినప్పుడు ఆయన వారి మధ్యను
తన్ను పరిశుద్ధపరచుకొనెను.

**Numbers 20** ***: The people come to Zin, They murmur for water, Moses directed to smite the rock, The infirmity of Moses and Aaron.*** 20:1 Then came the children of Israel, *even* the whole congregation, into the desert of Zin in the first month: and the people abode in Kadesh; and Miriam died there, and was buried there. 20:2 And there was no water for the congregation: and they gathered themselves together against Moses and against Aaron. 20:3 And the people chode with Moses, and spake, saying, Would God that we had died when our brethren died before the LORD! 20:4 And why have ye brought up the congregation of the LORD into this wilderness, that we and our cattle should die there? 20:5 And wherefore have ye made us to come up out of Egypt, to bring us in unto this evil place? it *is* no place of seed, or of figs, or of vines, or of pomegranates; neither *is* there any water to drink. 20:6 And Moses and Aaron went from the presence of the assembly unto the door of the tabernacle of the congregation, and they fell upon their faces: and the glory of the LORD appeared unto them. 20:7 And the LORD spake unto Moses, saying, 20:8 Take the rod, and gather thou the assembly together, thou, and Aaron thy brother, and speak ye unto the rock before their eyes; and it shall give forth his water, and thou shalt bring forth to them water out of the rock: so thou shalt give the congregation and their beasts drink. 20:9 And Moses took the rod from before the LORD, as he commanded him. 20:10 And Moses and Aaron gathered the congregation together before the rock, and he said unto them, Hear now, ye rebels; must we fetch you water out of this rock? 20:11 And Moses lifted up his hand, and with his rod he smote the rock twice: and the water came out abundantly, and the congregation drank, and their beasts *also.* 20:12 And the LORD spake unto Moses and Aaron, Because ye believed me not, to sanctify me in the eyes of the children of Israel, therefore ye shall not bring this congregation into the land which I have given them. 20:13 This *is* the water of Meribah; because the children of Israel strove with the LORD, and he was sanctified in them.

## ఎదోము దేశమును ఇశ్రాయేలు దాటిపోవుటకు అనుమతి నిరాకరణ

14 మోషే కాదేషునుండి ఎదోము రాజునొద్దకు దూతలను పంపి - నీ సహోదరుడగు ఇశ్రాయేలు అడుగున దేమనగా - మాకు
వచ్చిన కష్టము యావత్తును నీకు తెలిసినది; 15 మా పితరులు ఐగుప్తునకువెళ్లిరి; మేము చాలా దినములు ఐగుప్తులో నివసించితిమి;
ఐగుప్తీయులు మమ్మును మా పితరులను శ్రమపెట్టిరి. 16 మేము యెహోవాకు మొఱపెట్టగా ఆయన మా మొఱను విని, దూతను పంపి
ఐగుప్తులో నుండి మమ్మును రప్పించెను.ఇదిగో మేము నీ పొలిమేరల చివర కాదేషు పట్టణములో ఉన్నాము. 17 మమ్మును నీ దేశమును
దాటిపోనిమ్ము; పొలములలోబడియైనను ద్రాక్షతోటలలో బడియైనను వెళ్లము;బావుల నీళ్ళు త్రాగము; రాజమార్గమున నడిచి పోయెదము;
నీ పొలిమేరలను దాటువరకు కుడివైపునకైనను ఎడమవైపునకైనను తిరుగకుండ పోయెదమని చెప్పించెను. 18 ఎదోమీయులు - నీవు

నా దేశములో బడి వెళ్లకూడదు; నేను ఖడ్గముతో నీకు ఎదురుగా వచ్చెదను సుమీ అని అతనితో చెప్పగా 19 ఇశ్రాయేలీయులు– మేము
రాజమార్గముననే వెళ్లెదము; నేనును నా పశువులును నీ నీళ్లు త్రాగునెడల వాటి విలువ నిచ్చుకొందును మరేమి లేదు, కాలినడకనే దాటి
పోవుదురు; అంతే అని అతనితో చెప్పినప్పుడు అతడు – నీవు రానేకూడదనెను. 20 అంతట ఎదోము బహుజనముతోను మహాబలము
తోను బయలుదేరి వారికెదురుగా వచ్చెను. 21 ఎదోము ఇశ్రాయేలు తన పొలిమేరలలో బడి దాటిపోవుటకు సెలవియ్యలేదు గనుక
ఇశ్రాయేలీయుల అతని యొద్దనుండి తొలగిపోయిరి.

***The Israelites are refused a passage through Edom.*** 20:14 And Moses sent messengers from Kadesh unto the king of Edom, Thus saith thy brother Israel, Thou knowest all the travail that hath befallen us: 20:15 How our fathers went down into Egypt, and we have dwelt in Egypt a long time; and the Egyptians vexed us, and our fathers: 20:16 And when we cried unto the LORD, he heard our voice, and sent an angel, and hath brought us forth out of Egypt: and, behold, we *are* in Kadesh, a city in the uttermost of thy border: 20:17 Let us pass, I pray thee, through thy country: we will not pass through the fields, or through the vineyards, neither will we drink *of* the water of the wells: we will go by the king's *high* way, we will not turn to the right hand nor to the left, until we have passed thy borders. 20:18 And Edom said unto him, Thou shalt not pass by me, lest I come out against thee with the sword. 20:19 And the children of Israel said unto him, We will go by the high way: and if I and my cattle drink of thy water, then I will pay for it: I will only, without *doing* any thing *else,* go through on my feet. 20:20 And he said, Thou shalt not go through. And Edom came out against him with much people, and with a strong hand. 20:21 Thus Edom refused to give Israel passage through his border: wherefore Israel turned away from him.

## అహరోను మరణము

22 అప్పుడు ఇశ్రాయేలీయుల సర్వసమాజము కాదేషులో నుండి సాగి హోరు కొండకు వచ్చెను. 23 యెహోవా ఎదోము
పొలిమేరలయొద్దనున్న హోరుకొండలో మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 24 – అహరోను తన పితరులతో చేర్చబడును;
ఏలయనగా మెరీబా నీళ్లయొద్ద మీరు నా మాట వినక నామీద తిరుగుబాటు చేసితిరి గనుక నేను ఇశ్రాయేలీయులకు ఇచ్చిన దేశ
మందు అతడు ప్రవేశింపడు. 25 నీవు అహరోనును అతని కుమారుడైన ఎలియాజరును తోడుకొని హోరుకొండయెక్కి, అహరోను
వస్త్రములు తీసి అతని కుమారుడైన ఎలియాజరునకు తొడిగించుము. 26 అహరోను తన పితరులతో చేర్చబడి అక్కడ చనిపోవును.
27 యెహోవా ఆజ్ఞాపించినట్లు మోషే చేసెను. సర్వసమాజము చూచుచుండగా వారు హోరుకొండ నెక్కిరి. 28 మోషే అహరోను
వస్త్రములు తీసి అతని కుమారుడైన ఎలియాజరునకు తొడిగించెను. అహరోను కొండశిఖరమున చనిపోయెను. తరువాత మోషేయు
ఎలియాజరును ఆ కొండదిగి వచ్చిరి. 29 అహరోను చనిపోయెనని సర్వసమాజము గ్రహించినప్పుడు ఇశ్రాయేలీయుల కుటుంబికు
లందరును అహరోను కొరకు ముప్పది దినములు దుఃఖము సలిపిరి.

***Aaron reigns the priest's office to Eleazar, and dies in mount Hor.*** 20:22 And the children of Israel, *even* the whole congregation, journeyed from Kadesh, and came unto mount Hor. 20:23 And the LORD spake unto Moses and Aaron in mount Hor, by the coast of the land of Edom, saying, 20:24 Aaron shall be gathered unto his people: for he shall not enter into the land which I have given unto the children of Israel, because ye rebelled against my word at the water of Meribah. 20:25 Take Aaron and Eleazar his son, and bring them up unto mount Hor: 20:26 And strip Aaron of his garments, and put them upon Eleazar his son: and Aaron shall be gathered *unto his people,* and shall die there. 20:27 And Moses did as the LORD commanded: and they went up into mount Hor in the sight of all the congregation. 20:28 And Moses stripped Aaron of his garments, and put them upon Eleazar his son; and Aaron died there in the top of the mount: and Moses and Eleazar came down from the mount. 20:29 And when all the congregation saw that Aaron was dead, they mourned for Aaron thirty days, *even* all the house of Israel.